జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 20 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

- చోరీ కేసులు ఛేదించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు
- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు
- రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం
- టౌన్ ఏసీపీ రమణమూర్తి

2 లో... ▸






## వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని...

# నెలాఖరులోగా పూర్తి చేయాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ▸ ఇందిరా గిరి జల వికాసం అమలు వేగవంతం చేయాలి
- ▸ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి
- ▸ వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్,ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు,

మిగతా 2 లో... ▸





# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను ఫైనల్ చేయాలి
- ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి
- ఇందిరా మహిళా డైయిరీపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా,

మిగతా 2 లో... ▸

# నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- ▸ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ▸ 2024-25 వానాకాలం సి.ఎం.ఆర్ రైస్ డెలివరీ సెప్టెంబర్ 12 లోగా పూర్తి చేయాలి
- ▸ సీఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్,సీఎంఆర్ రైస్ డెలివరీ పై మంగళవారం సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వానాకాలం 2024-25 పంటకు సంబంధించి

మిగతా 2 లో... ▸

# ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యుల నిరసనలతో తెలంగాణకు యూరియా కేటాయింపులపై కేంద్రంలో కదలిక

- వెంటనే 62 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందజేస్తామని ప్రకటన
- కేంద్ర ఎరువుల శాఖ మంత్రి నడ్డాను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్రానికి యూరియా నిల్వల సరఫరాలో అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాతో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈ క్రమంలో తాజాగా..ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర సభ్యులు కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ. నడ్డాను కలిసి.. తెలంగాణలో ఎరువులు

మిగతా 2 లో... ▸

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం,పుట్టినరోజు వేడుకలు రోడ్లుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణ మూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరి తగతిన కేసు ఛేదించేందుకు అన్నికోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలి పారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అనుమా నిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.గంజాయి సరఫరా,వినియో గన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతా లలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తని ఖీలు కొనసాగుతున్నాయని,ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిం దని పేర్కొన్నారు.

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

భీమా సౌకర్యం కల్పన,తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు.పాడి పశువుల పంపిణీతో పాటు అవ సరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించు కుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చా. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటా యింపు,జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు.పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు.రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని,ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.పాడి పశువుల కొను గోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌక ర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు.ఈ సమావే శంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికా రులు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎం ఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు ప్రభుత్వం నెల రోజులపాటు పొడిగించిందని సెప్టెంబర్ 12వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 14శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి లక్షా 98 వేల 69 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు లక్షా 69 వేల 549 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశా రని, పెండింగ్ 28 వేల 520 మెట్రిక్ టన్నులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయా లని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక కొను గోలు కేంద్రాలలో అవసరమైన మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు పంపా లని అన్నారు.అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనే జర్ శ్రీలత, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని...

# నెలాఖరులోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు.శాఖల వారిగా నిర్దేశిం చిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయా లన్నారు.అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమ హోత్సవం-2025 బోర్డులు ప్రద ర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చద నంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయా లన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అధికా రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జి ల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజి టివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలన్నారు.లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాల న్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి,పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు.ఇందిరమ్మఇండ్ల నిర్మా ణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల మార్కింగ్ పూర్తిచేసి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు..మి గులు ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాల న్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండ లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్ర భుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవ నాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పా టుకు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమ ర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాల యాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.వర్షాకాలం దృష్ట్యా పారి శుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లో లైన్ ప్రాంతాలు, పునరావాస కేంద్రాల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేప ట్టాలన్నారు. వర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో యాంటీలార్వాపిచికారీ, ఆయిల్ బాల్స్,గంబుషియా చేపలు వదలడం చేయాలన్నారు. త్రాగునీటి వనరుల్లో ట్యాంకుల శుభ్రం,క్లోరినేషన్ చేపట్టాలన్నారు.ప్రభుత్వం ఇందిరా గిరి జల వికాస పథకాన్ని ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిందన్నారు. ఈ పథకం క్రింద పోడు పట్టా ఉన్న ప్రతి రైతు పొలంలో సోలార్ పంప్ సెట్ల ద్వారా మోటార్ ఏర్పాటు కు చర్యలు చేప ట్టనుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 11 వేల 786 మంది లబ్ధిదారులకు చెందిన 27 వేల 447 ఎకరాల్లో ఈ పథక లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఎక్కడ నీటి లభ్యతకు ఉందో గుర్తించి, రాబోయే 3 సంవత్సరాల్లో లబ్ధిదారు లందరికి పథక లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, త్రాగునీటి వసతికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో గ్యాప్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ,మండల, జిల్లా స్థాయిలో లాగిన్ యాక్టివేట్ చేయాలి. జిల్లాలో ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, త్రాగు నీటి వసతి లేదో నివేదిక వెంటనే సమ ర్పించాలన్నారు. జిల్లాలో ఎన్ని హాబ్ హోల్డ్స్ ఉన్నాయి,ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నవి నివేదిక ఇవ్వాలని, నీటి వసతి లేనిచోట ఇజిఎస్ ద్వారా నీటి వనరుల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పి సిఇఓ దీక్షారైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికా రిణి డా.కళావతి బాయి, జిల్లా పంచా యతీ అధికారి ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీని వాస్, గిరిజనసంక్షేమశాఖ ఉపసంచా లకులు విజయలక్ష్మి ,పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, భద్రాచలం ఐటిడిఏ ఏపీవో డేవిడ్, ఎంపిడివోలు,మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా ర్థులు, ఉపాధ్యాయులు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుది ట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యా యులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు.టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణిం చడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండ లాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని,ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ,సం బంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యుల నిరసనలతో తెలంగాణకు యూరియా కేటాయింపులపై కేంద్రంలో కదలిక

(మొదటి పేజీ తరువాయి...)

అందక రైతులు ఇబ్బంది పడుతున్న తీరును వివరించగా స్పందించి 62,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందులో 14 వేల మెట్రిక్ టన్నులు వెంటనే పంపించామని.. ఒకటి రెండ్రో జుల్లో తెలం గాణకు చేరుతాయని, ఆ తర్వాత మిగతా నిల్వలు పంపిస్తామని స్పష్టం చేశారు.

# ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరి గిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలె క్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ.2369, గ్రేడ్ ఏ రూ.2389,జొన్నలు హైబ్రిడ్ రూ.3699, మాల్దండి రూ.3749, సజ్జలు రూ.2775, రాగులు రూ.4886,మొక్కజొన్న రూ.2400, కందులు రూ.8000, పెసర్లు రూ.8768, మినుములు రూ.7800, పల్లికాయ రూ.7263, పొద్దు తిరుగుడు గింజలు రూ.7721,సోయాబీన్ ఎల్లో రూ.5328,నువ్వులు రూ.9846,నైజర్ సీడ్ రూ.9537,పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ.8110,మధ్య రకం (24.5-25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలి పారు.మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.2025-26 బడ్జెట్ ఖర్చు చేయుటకు ఆమోదం,నూతన ప్రతిపాదనలు,నేలకొండపల్లిలో నూతన భవన నిర్మాణం, ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు నూతన భవన నిర్మాణం,పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలు వంటి పలు అంశాలపై చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ఖర్చు చేసేందుకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఆమోదం తెలపడం జరిగిందని,నేలకొండపల్లిలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 22 లక్షల 60 వేల రూపాయలు టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. కి చెల్లించుటకు పౌర గ్రంథాలయ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే గ్రంథాలయాల నందు పోటీ పరీక్షల పుస్తకాలు కొనుగోలు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్యూరిఫైయర్ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన జిల్లా కేంద్ర గ్రంథాలయ అదనపు భవన నిర్మాణం పనులకు గత ఆర్థిక సంవత్సరం 50 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం మరో ఒక కోటి 50 లక్షల రూపాయలు ఖర్చులు చెల్లించుటకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ, డిడి వయోజన విద్య అనిల్, జిల్లా విద్యాధికారి నాగ పద్మజ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత,అదనపు పౌరసంబంధాల అధికారి ఆయూబ్ ఖాన్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అనాధ ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి :** రఘునాథపాలెం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బల్లేపల్లి మదర్ తెరిసా ఆశ్రమం నందు. 186 ప్రపంచ ఫోటోగ్రఫీ డే ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్, సో ఫైన్ ల్యాబ్ నరసింహారావు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా భాష, ప్రధాన కార్యదర్శి ఎస్కే యాసిన్, ట్రెజరర్ మంగీలాల్, మాజీ అధ్యక్షులు భూక్యా బాలాజీ, మాజీ ట్రెజరర్ చిట్టిబాబు, కేలోత్ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, గౌరవ అధ్యక్షులు జూకంటి భద్రాచరి, గౌరవ సలహాదారులు సచ్చు వీరబాబు,ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా ఇన్చార్జి హనుమంతరావు, కన్వీనర్ పెంట్యాల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ మాలోత్ రవి కుమార్, భూక్య గణేష్,బానోత్ పుల్లసింగ్, భూక్యా విజయ్ ,శ్రీనివాస్,శీను పాల్గొన్నారు.

## కల్లూరు లో అంగరంగ వైభవంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం



**కల్లూరు ఆగస్టు 19 ప్రజా జ్యోతి :** పట్టణంలోని ప్రముఖ సాగర్ స్టూడియో నందు మంగళవారంప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రఫీ మిత్రులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అందులో భాగంగా 186 వ ప్రపంచ ఫోటో గ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ గౌరవ సలహాదారు మండల సీనియర్ ఫోటో గ్రాఫర్ తిరుమలరావు, మండల ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోటో గ్రాఫర్ల మండల సీనియర్ ఫోటో గ్రాఫర్లు మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళ అని,మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని కొనియాడారు కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ అని అటువంటి ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్న జీవనోపాధికష్టంగా ఉందని,తెలంగాణ రాష్ట్ర సర్కారు ఫోటోగ్రాఫర్లకు చేయూత ను అందించాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు మోదుగు రాంబాబు, ఉపాధ్యక్షులు జె శ్రీను , సెక్రటరీ రావుల వెంకటేశ్వరావు, కోశాధికారి బి,వెంకట్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అబ్దుల్ హబీబ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బివి, కు టుంబ భరోసా ఇంచార్జ్ రావూరు రవి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్, మాజీ కోశాధికారి డేవిడ్,ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## కోడిగుడ్ల సరఫరా ఈ-టెండర్లు ఓపెన్ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లాలో మధ్యాహ్న భోజనం మినహాయించి అన్ని గురుకుల విద్యాసంస్థలు బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా కోసం ఆహ్వానించిన టెండర్ లలో 3 ఈ-టెండర్లు దాఖలు అయ్యాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మంగళవారం కోడిగుడ్లు సరఫరా ఈ టెండర్లను ఓపెన్ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అన్ని గురుకుల విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు రెగ్యులర్ గా కోడిగుడ్లు సరఫరా చేసేందుకు ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానించామని, నితిషా పౌల్ట్రీ ఫార్మ్స్, వెంకట్రామ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ అను మూడు సంస్థల నుంచి ఈ టెండర్లు దాఖలు అయ్యాయని అన్నారు.ఆన్ లైన్ లో నమోదు చేసిన ఈ టెండర్లలో ఒక కోడిగుడ్డుకు వెంకట్రామ పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 5.99 రూపాయలు,నితిషా పౌల్ట్రీ ఫార్మ్స్ 6.27 రూపాయలు, పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ 6.66 రూపాయలకు కోట్ చేస్తూ ఈ టెండర్లు వేశారు.నిబంధనలను పాటిస్తూ,తక్కువ ధరకు కోడి గుడ్లు సరఫరా చేసే వారికి టెండర్ అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం టెండర్ సంబంధించి సరఫరాదారులకు ఉన్న సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశా రు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా.బి. పురందర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, జిల్లా విద్యా శాఖ అధికారిణి కే. నాగ పద్మజ, జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, పాల్గొన్నారు.

## 42 వ డివిజన్ లో డ్రైనేజీలపై స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునకొల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఆధ్వర్యం లో వైరా రోడ్ లోని 42 వ డివిజన్ డ్రైనేజీ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్,శానిటరీ సూపర్వైజర్,శానిటరీ ఇన్స్పెక్టర్,మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఘనంగా ఫోటోగ్రాఫర్లు దినోత్సవం వేడుకలు



**పాలేరు ఆర్సీ ఆగస్టు19 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల కేంద్రంలోని సోఫీయా స్టూడియో వద్ద మంగళవారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలను మండలంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ హాఫీజుద్దిన్ తొలి కెమెరాను ఆవిష్కరించిన లూయిస్ జాకస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం మండల అధ్యక్షుడు బొల్లికొండా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వడ్తియా నాగు నివాళ్ళు అర్పించగా, పోటో, వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాఫీజుద్దీన్ మాట్లాడుతూ పోటో, వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉంటూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా పోటో, వీడియోలను తీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కానీ పోటో, వీడియో గ్రాఫర్లు సమస్యలు చాలా ఉన్నాయని, ప్రభుత్వానికి తెలియజేశామని, కచ్చితంగా పరిష్కరిస్తారనే నమ్మకం ఉందన్నారు. పోటో, వీడియో గ్రాఫర్లందరకి అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు.

### ››› ఫోటోగ్రాఫర్ కుటుంబానికి చేయూతను అందించిన ఫోటోగ్రాఫర్స్

కూసుమంచి మండలం లోక్యతండాకు చెందిన ఫోటోగ్రాఫర్ వడ్తియా నవీన్ ఇటీవలే అకాల మరణం చెందగా ఆయన కుటుంబానికి కూసుమంచి మండలం ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఆర్థిక చేయూతను అందించారు. మంగళవారం లోక్యతండాలోని నవీన్ ఇంటికి వెళ్ళిన యూనియన్ నాయకులు, పోటో గ్రాఫర్ లు నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.23,000 సహాయం అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ హాఫీజుద్దిన్, సంఘం మండల అధ్యక్షుడు బొల్లికొండా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వడ్తియా నాగు , కమిటీ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## డీజే శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ.

**తల్లాడ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):** డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృష్టిలో పెట్టుకొని మంగళవారం తల్లాడ మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఎస్సై వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్తెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.



## సత్తుపల్లి సింగరేణిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**సత్తుపల్లి ఆగస్టు19(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి సింగరేణి కాలనీలో సోమవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం పోచమ్మ తల్లి అమ్మవారికి సింగరేణి కాలనీ కుటుంబ సభ్యులు , ఆడపడుచులు,సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులు మంగళ వాయిద్యాలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి , పోతురాజు కు నైవేద్యాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు , పోతురాజుల వి న్యాసాలు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టరాగయి దయానంద్ , రాష్ట్ర నాయకులు దయానంద్ , ఏ.ఎం.సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు,ప్రాజెక్టు మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు,సింగరేణి యూనియన్ ప్రతినిధులు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం,బోనాల పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సహకరించిన కాలనీ కుటుంబ సభ్యులు, ఆడపడుచులందరికీ,ప్రజా ప్రతినిధులకు,సింగరేణి అధికారులకు,యూనియన్ ప్రతినిధులకు,ఇతర ముఖ్య నాయకులకు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి, వేతనాలను విడుదల చేయాలి

- **సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వశపొంగు వీరన్న, ఆశావర్కర్ల బృందం.**

**తిరుమలాయపాలెం, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** మండలంలోని ఆశవర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశావర్కర్స్ యూనియన్ అనుబంధ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధరకు మంగళవారం ఆశావర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలు పరచటంలో కుచ్చుటోపి పెడుతుందని ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ గ్రామం వద్ద హాస్పిటల్ ఎదురుగా ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. సెప్టెంబర్ 1.వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం కేటాయించాలని ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర, కూరపాటి లత, తిమ్మిడి సైదమ్మ, ఏ అరుణ, దోమల సత్యవతి, లక్ష్మి, అరుణ, బి. లీల, పూలమ్మ, స్వాతి, పుష్పలత, ఉమా, లావణ్య, సుకన్య, సుజాత పాల్గొన్నారు.



# ఎరువుల డీలర్లు ఎవరు కృత్రిమ కొరత సృష్టించ వద్దు

- **కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు సతీష్.**







**పాలేరు ఆర్సీ ఆగస్టు19 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాత మామిడి తోటలకు జీవం డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం గురించి జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కూసుమంచి మండలంలోని ఎరువుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరు కృత్రిమ కొరత సృష్టించరాదని, రైతుల అవసరాల మేరకు యూరియా ఇతర ఎరువులను అందించాలని, చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని, నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలని, స్టాక్ రిజిస్టర్ లను రైతు వారి ఎరువుల విక్రయాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని నరసింహుల గూడెం, నేలపట్ల కూసుమంచి గ్రామాలలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలపట్లలోని గ్రామపంచాయతీ సమీపంలో రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు,నానో యూరియాను వినియోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సాధారణ యూరియాతో పోలిస్తే నత్రజని వినియోగ సామర్థ్యం నానో యూరియాలో ఎక్కువగా ఉంటుందని, ఈ నానో యూరియాను ఇతర పురుగుమందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతులకు శ్రమ మరియు డబ్బు ఆదా అవుతుందని , రెండవ, మూడో దఫాలు వాడే సాంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్స్ కు సన్మానం




**తల్లాడ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తల్లాడ మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుడిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ అందరికీ 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ మరియు ,గుమ్మ నరేష్, గురిజాల నారాయణరావు, ఓంకార్ ,ఎస్ కే ఆసిఫ్, శీలం కరుణాకర్ రెడ్డి, కాసర్ల నరేష్, గోపిశెట్టి నరేష్ వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు శీలం వెంకట్ రెడ్డి , కటికి వెంకటేశ్వరరావు, యాచవరపు వెంకటరెడ్డి, నున్న తిరుమలరావు, తోట మురళి వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేద విద్య కుసుమానికి సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కందాల



**తిరుమలాయపాలెం, ఆగస్టు, 19 ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద గొర్రెల కాపరి కూతురైన వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి ఇంటర్మీడియట్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ, టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. తనకు డాక్టర్ కావాలన్న కోరిక ఉన్నా ఆర్థిక ఇబ్బందులు, సరైన ప్రోత్సాహం లేక ఇంటి వద్ద ఉండగా. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బాణాల వెంకటరెడ్డి లు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు బాలికను సన్మానించి మంచిగా చదువుకునే వారు డబ్బు లేకుండా చదువు ఆగిపోవద్దని ఆమె డాక్టర్ కావాలనే కలను నిజం చేయాలని హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సెంటర్ శ్రీ చైతన్య లో మాట్లాడి ఆమె నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ అయ్యే ఖర్చు సగం బరిస్తానని హామీ ఇచ్చారు. త్రివేణిని బాగా చదువుకొని డాక్టర్ సీటు సాధించాలని అలాగే పది మందికి సేవ చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకన్న కందాళ ఉపేందర్ రెడ్డి కి గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ నెట్వర్క్ వైర్లు తొలగింపు

- **విద్యుత్ శాఖ ఏఈ టీ మనోహర్**

**బోనకల్,ఆగస్ట్ 19,(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాల పై కరెంటు తీగలకు సమాంతరంగా వివిధ రకాల నెట్వర్క్ లకు సంబంధించిన కేబుల్ వైర్లను అస్తవ్యస్తంగా,క్రమ పద్ధతిలో లేకుండా ఉండుట వలన విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ తోకల మనోహర్ తెలియజేశారు,విద్యుత్ శాఖ సిబ్బంది స్తంభాల పైకి ఎక్కి విధులు నిర్వర్తిస్తున్న సమయంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లు విద్యుత్ తీగల మీద నుండి జాలువారి క్రిందకు వేలాడుతుండడం వలన రహదారిపై ప్రయాణించే ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు,కావున కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం వారు నిరుపయోగంగా ఉన్న వాటిని తక్షణం తొలగించి, లైవ్ లో ఉన్న నెట్వర్క్ కేబుల్స్ ని ఒక క్రమ పద్ధతిలో అన్ని నెట్వర్క్ వైర్లను కలిపి సింగిల్ కేబుల్ లాగా ఉండేటట్లు సరి చేసుకోవాలని సూచించారు,అదేవిధంగా విద్యుత్ స్తంభాలపై అధికంగా ఉన్న కేబుల్ వైర్ల బండిల్స్ ను తక్షణం తగ్గించుకోవాలని కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం వారు అందరూ తమ యొక్క కేబుల్స్ ని విద్యుత్ శాఖ వారు సూచించిన విధంగా ఏర్పాటు చేసుకోనట్లయితే తక్షణం కేబుల్ నెట్వర్క్ వైర్లను విద్యుత్ స్తంభాలపై నుండి ఏ రకమైన సమాచారము తెలియ చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని అనధికారికంగా,అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్స్ ను తొలగించవలసిందిగా విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ తెలియజేశారు.



# పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు

- వ్యవసాయ అధికారి ధనసీరి పుల్లయ్య





**పెనుబల్లి ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి,ధనసిరి పుల్లయ్య రైతు నేస్తం కార్యక్రమం లో రైతు వేదిక పెనుబల్లి లో హాజరు అయ్యారు.అనంతరం రైతులతో పంటల సాగు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నానో యూరియాను వాడి నేల ఆమ్లజనితం కాకుండా కాపాడుకోవాలని తెలియజేశారు.తర్వాత వి.ఎం. బంజరు,ఎడ్లబంజరు గ్రామాల్లో ఉన్న ఎరువులు షాపులను తనిఖీ చేశారు. ఫైవ్స్ యాప్ లో ఎరువుల నిల్వలు నమోదు చేశారు. స్టాక్ రిజిష్టర్లు,గోడౌన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి వి.శ్రీనివాస రెడ్డి రైతులతో మాట్లాడుతూ పై పాటుగా నానోయూరియా వాడిన రైతు అనుభవాలు రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొన్న రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, పొజిషన్ చూపించాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, పట్టాలు ఇచ్చారు పొజిషన్ చూపించడం మరిచారని స్థలాన్ని పరిశీలించిన సిపిఎం ప్రతినిధి బృందం ఆరోపించారు. తిరుమలయపాలెం మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిపిఎం పోరాట ఫలితంగా 130 మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారు కానీ ఇంతవరకు పొజిషన్ చూపించకపోవడం వల్ల పేదలందరూ కూడా అందులోకి పోని పరిస్థితి ఏర్పడింది ఆ యొక్క విషయంపై అనేకసార్లు ప్రభుత్వ అధికారులు మంత్రికి విన్నవించుకుంటే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్డీవోలు, ఎమ్మార్వో ని పేదలకు పొజిషన్ చూయించాలని ఆదేశించడం జరిగింది. కానీ ఇంతవరకు ఆ యొక్క విషయంపై అధికారులు స్పందించకుండా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను విమర్శించారు. ఆ యొక్క ఇంటి స్థలాలను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించారు స్వయానా రెవిన్యూ శాఖ మంత్రి చెప్పినప్పటికీ ఆర్డిఓ చెప్పినప్పటికీ ఇంటి స్థలాలకు పొజిషన్ చూయించకపోవడం అన్యాయమని ఇప్పటికైనా ఎమ్మార్వో స్పందించి ఇంటి స్థలాలను పేదలకు ఇవ్వాలని, లేని ఎడల పేదలే ఆ యొక్క స్థలాన్ని ఆక్రమించుకుంటారని ఇప్పటికైనా మంత్రిగారు స్పందించి పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలాల విషయంలో కొంతమంది పేదలకు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయటం అన్యాయమని అర్హత లేని వారు ఉంటే తీసివేయొచ్చని దానికి గ్రామసభలోన నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని కానీ పేదలకు అన్యాయం చేయటం దారుణమని వెంటనే స్పందించకపోతే మరో ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, నెరుసుల వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, దొండేటి నిర్మల్ రావు, కే బాబు, సుందరయ్య, సత్యనారాయణ, రామనాథం, పోలబోయిన ముత్తయ్య, రామకృష్ణ, స్వాతిముత్యం, కె వెంకన్న పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో దోమల నివారణకు చర్యలు చేపట్టిన పంచాయతీ



**పాలేరు ఆర్సీ ఆగస్టు 19 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా దోమల నివారణ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గత కొద్ది రోజులుగా విరామం లేకుండా వస్తున్న వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో, చెత్త, పిచ్చి చెట్లు ఉన్న ప్రాంతాల్లో, డ్రైనేజీల్లో తెమోపాస్ పిచికారి చేశారు. మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండల కేంద్రం ఎస్సీ బీసీ కాలనీ లో అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉన్నది




**నేలకొండపల్లి , ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం,నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ కాలనీ అంగన్వాడి బాల మందిరం భవనం ప్రస్తుతం తీవ్రమైన శిథిలావస్థలో ఉంది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల,కారణంగా భవనం గోడలు తడిసి పగుళ్లు ఏర్పడి పెచ్చులు ఊడి పడే ప్రమాదం ఉంది.అంగన్వాడి పిల్లలకు బాలింతలకు ఇది తీవ్ర ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తోంది.ఈ సమస్యను గమనించి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన మరమ్మతులు లేదా రక్షణ చర్యలు చేపడితే పెద్ద ప్రమాదం జరగకుండా నివారించవచ్చు అన్ని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన మండల యూత్ సెక్రటరీ గా ముక్తవరపు కిషోర్ ఏకగ్రీవం



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి లో ఆదిత్య రియల్ ఎస్టేట్ ,వ్యాపారులు యూత్ ఆధ్వర్యంలో ముక్తవరపు కిషోర్ కి ఘనంగా శాలువా కప్పి,పుష్ప గుచం తో సన్మానించారు.మాట్లాడుతు ముక్తవరపు కిషోర్ నన్ను మండల యూత్ సెక్రటరీ గా నియమించటం పట్ల నాకు ఎంతో సంతోషంగా ఉంది అని హర్షంవ్యతం చేసారు.ఈ కార్యక్రమంలో మొగరపు రోశయ్య,పగిడికత్తుల జస్వంత్ నాగరాజు ,పగిడికత్తుల నవీన్,పగిడికత్తుల సిద్దు రేణు, దీపక్,వికాస్, విజయ్,సాయి సాగర్ రవి,రామకృష్ణ,శివ పాల్గున్నారు.

## ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శీలం పాపారావు జన్మదిన వేడుకలు



**బోనకల్,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి ):** ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావు ముదిరాజ్ జన్మదిన వేడుకలను ముదిరాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సంఘం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు,జన్మదిన వేడుకల్లో బోనకల్ మండల అధ్యక్షుడు గణపరపు వెంకటేశ్వర్లు,కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు,మత్స్యశాఖ సహకార సంఘాల అధ్యక్షుడు బొమ్మ కంటి సైదులు,పెద్దబీరవల్లి మత్స్యశాఖ అధ్యక్షుడు ఆకం శ్రీను, ఆకం గోపాలరావు,కొరివి సురేష్,కొరివి సుబ్బారావు,పిట్టల రామారావు,రెడ్డీబోయిన వీరబాబు,విజయ్ బాబు, మహేష్,శీలం వేణు,పాల్గొన్నారు.

## 22న వీఎం బంజర్ లో టీసీసీ 11వ వార్షికోత్సవం

- హాజరుకానున్న మంత్రి పొంగులేటి, పలువురు ఎమ్మెల్యేలు
- జయప్రదం చేయాలని వ్యవస్థాపకులు బిషప్ సుదర్శనం పిలుపు



**తల్లాడ, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ 11 వ వార్షికోత్సవం వీయంబంజర్ లో ఏర్పాటు చేసినట్లు టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శనం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరు కానున్నారని వెల్లడించారు. మంత్రితోపాటు ఎమ్మెల్యేలు మట్టరాగమయి, జారే ఆదినారాయణ, మాలోతు రామదాసు నాయక్ హాజరవుతారని పేర్కొన్నారు. టిసిసి వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి టిసిసి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని,ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు.రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు.కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.